ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.08.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ , బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వియెరా ఈరోజు న్యూఢిల్లీలో జరిగే 9వ భారత్-బ్రెజిల్ జాయింట్ కమిషన్ సమావేశానికి సహ-అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.
2. జమ్మూ కశ్మీర్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ఈరోజుతో ముగుస్తుంది.
3. పాకిస్తాన్‌లో, బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో నాలుగు దాడి సంఘటనల్లో హింస చెలరేగి కనీసం 70 మందికి పైగా మరణించారు.
4. దేశంలో భారీ వర్షాల కారణంగా గుజరాత్ , రాజస్థాన్, మధ్య మహారాష్ట్ర లోని కొన్ని ప్రాంతాలలో భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

## INDIA-BRAZIL MEETING

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ , బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో లియెరా ఈరోజు న్యూఢిల్లీలో జరిగే 9వ భారత్-బ్రెజిల్ జాయింట్ కమిషన్ సమావేశానికి సహ-అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. బ్రెజిల్ విదేశాంగ మంత్రి 4 రోజుల అధికారిక పర్యటన కై శనివారం దేశ రాజధాని ఢిల్లీ కి చేరుకున్నారు. భారత, బ్రెజిల్‌ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి వైరా పర్యటన మరింత ఊపునిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. జి20 ట్రోయికా అంటే భారతదేశం, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల సంగమం లో భాగంగా రెండు దేశాలు గత సంవత్సరం భారతదేశం G20 అధ్యక్షతలో సాధించిన కీలకమైన ఫలితాలను ఎలా ముందుకు తీసుకెళ్లా లి అనే అంశంపై

ఇరువురు నేతలు చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. 2024 నవంబర్ వరకు బ్రెజిల్ G20 అధ్యక్ష పదవిని నిర్వహిస్తుంది. భారత్, బ్రెజిల్ తో సహా 19 దేశాలతో జీ20 బృందం ఏర్పడింది. భారతదేశం, బ్రెజిల్ భాగస్వామ్య విలువలతో కూడిన బహుముఖ సంబంధాన్ని పంచుకుంటున్నాయని విదేశాంగ శాఖ తెలిపింది. జూలైలో, రియో డి జెనీరోలో జరిగిన G20 అభివృద్ధి మంత్రుల సమావేశంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని కార్యదర్శి దమ్ము రవి భారతదేశ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. ఈ సమావేశంలో , ఆయన స్వచ్ఛ భారత్ అభియాన్ , జల్ జీవన్ మిషన్ , అమృత్‌తో సహా భారతదేశ ప్రధాన కార్యక్రమాలను ప్రముఖంగా వివరించారు.

**NSD**

## J&K – NOMINATION

జమ్మూ కశ్మీర్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ఈరోజుతో ముగుస్తుంది . రేపు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఈనెల 30. మొదటి దశలో ఆరు జిల్లాల్లోని 24 స్థానాలకు సెప్టెంబర్ 18న పోలింగ్ జరు గుతుంది. రెండవ దశ ఎన్నికలు సెప్టెంబర్ 25, మూడవ దశ ఎన్నికలు అక్టోబర్ 1వ తేదిన నిర్వహిస్తారు. అక్టోబర్ 4న ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు. జమ్మూ కాశ్మీర్‌లో 87.09 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 44 లక్షల 46 వేల మంది పురుషులు, 42 లక్షల 62 వేల మంది మహిళలు, 3 లక్షల 71 వేల మంది మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారున్నారు. 20.7 లక్షల మంది యువ ఓటర్లు ఉన్నారు. ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో మొత్తం 90 శాసనసభ నియోజకవర్గాల్లోను, 74 స్థానాలు జనరల్, 7 ఎస్సీ అభ్యర్థులకు, 9 ఎస్టీ అభ్యర్థులకు కేటాయించారు.

**NSD**

## SHAH-BPRD FOUNDATION DAY

రేపు న్యూఢిల్లీలో జరిగే పోలీస్ పరిశోధనా అభివృద్ధి సంస్థ 54వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతారు. ఈ సందర్భంగా హోంమంత్రి "కొత్త నేర

చట్టాలు – పౌరులు కేంద్రీకృత సంస్కరణలు " అనే అంశంపై డాక్టర్ ఆనంద్ స్వరూప్ గుప్తా స్మారక ఉపన్యాసం చేస్తారు. 2023, 2024 సంవత్సరాలలో విశిష్ట సేవకు రాష్ట్రపతి పతకం , ప్రతిభావంతమైన సేవకు రాష్ట్రపతి పతకం అందుకున్న వారిని కూడా అమిత్ షా సత్కరిస్తారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి కొత్త క్రిమినల్ చట్టాలపై బ్యూరో ప్రచురణ , ఇండియన్ పోలీస్ జర్నల్ ప్రత్యేక సంచికను కూడా విడుదల చేస్తారు. పరిశోధన , అభివృద్ధి ద్వారా పోలీసింగ్‌లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. పోలీసు, దిద్దుబాటు సేవల కోసం విధానాలను అభివృద్ధి చేయడం , పౌరులకు మెరుగైన సేవలను అందించడం కోసం సాంకేతికతలను అన్వేషించడం, చట్టాన్ని అమలు చేసే సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించడం , రాష్ట్రాలు, కేంద్ర పోలీసు సంస్థల మధ్య సహకారం , సమన్వయాన్ని ప్రోత్సహించడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం.

**NSD**

**PAKISTAN BALOCHISTAN ATTACK**

పాకిస్తాన్‌లో, బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో నాలుగు దాడి సంఘటనల్లో హింస చెలరేగి కనీసం 70 మందికి పైగా మరణించారు. లాస్బెలా జిల్లా , బేలా పట్టణంలోని ప్రధాన రహదారిపై వాహనాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిలో 14 మంది సైనికులు , పోలీసు సిబ్బందితో పాటు 21 మంది ఉగ్రవాదులు మరణించారు. మరో సంఘటనలో , ముసాఖేల్ జిల్లాలో సాయుధ దుండగులు అంతర్-ప్రాంతీయ రహదారి లో జరిపిన దాడిలో కనీసం 23 మంది మరణించారు. దుండగులు ట్రక్కులు, బస్సుల నుండి ప్రయాణీకులను దించి , వారిపై కాల్పులు జరిపారు. మృతుల ను పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ వాసులుగా గుర్తించారు. కలాత్‌లో, పోలీసు పోస్ట్ పైనా, హైవే పైనా జరిగిన దాడిలో ఐదుగురు పోలీసు సిబ్బందితో సహా 10 మంది మరణించారు. బోలాన్ పట్టణంలోని రైలు వంతెనపై నిన్న జరిగిన పేలుళ్ల కారణంగా క్వెట్టాకు రైలు రాకపోకలు నిలిపివే శారు. రైల్వే బ్రిడ్జిపై దాడి జరిగిన ప్రాంతానికి సమీపంలో పోలీసులు ఆరు గుర్తుతెలియని మృతదేహాలను కనుగొన్నారు. నైరుతి పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్ లో కొన్నేళ్లుగా అశాంతి నెలకొంది. గత కొన్ని వారాలుగా ఈ ప్రాంతంలో

పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి.

**NSD**

**IMD:**

దేశంలో భారీ వర్షాల కారణంగా గుజరాత్, రాజస్థాన్, మధ్య మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. మధ్య మహారాష్ట్రలో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, సౌరాష్ట్ర, కచ్, గుజరాత్, పశ్చిమ మధ్యప్రదేశ్, గోవా, కోస్తా, దక్షిణ కర్ణాటకలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆ శాఖ పేర్కొంది. జమ్మూ-కశ్మీర్, లడఖ్, పంజాబ్ లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. దక్షిణ భారతదేశంలో , కేరళ, కోస్తా ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ, కర్ణాటకలలో రాబోయే రెండు రోజులలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తూర్పు, ఈశాన్య భారత్లో జార్ఖండ్, బీహార్, ఒడిశా, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, అస్సాం, మేఘాలయ, అండమాన్, నికోబార్ దీవులలో రాబోయే రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇదిలా ఉండగా, గుజరాత్‌లోని పలు జిల్లాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. రాజస్థాన్‌లో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గుజరాత్ అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తాయని IMD అంచనా వేసింది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. అహ్మదాబాద్ , వడోదర, సూరత్, నవ్సారి భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.

**NSD**

**ICC WOMEN'S T20**

2024 ICC మహిళల T20 ప్రపంచ కప్ పోటీల్లో భారత జట్టు అక్టోబర్ 4న దుబాయ్‌లో న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్ ఆడి , అక్టోబర్ 6న అదే వేదికపై చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. భారత్ మూడవ మ్యాచ్ ను అక్టోబర్ 9న శ్రీలంకతో ఆడుతుంది. అక్టోబర్ 13న

షార్జాలో ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో భారత్ గ్రూప్ దశ పోటీలు పూర్తవుతాయి. మహిళల T20 ప్రపంచ కప్ పోటీలు బంగ్లాదేశ్‌లో జరగాల్సి ఉం డగా, వాటిని కొన్ని వారాల క్రితం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు మార్చారు.

NSD

**SHUKLA MP-I 27.08.2024**

**INDIA-BRAZIL MEETING**

External Affairs Minister S Jaishankar and Brazilian Foreign Minister Mauro Vieira will co-chair the 9th India-Brazil Joint Commission Meeting in New Delhi today. Brazilian Foreign Minister arrived in the national capital on Saturday on a 4-day official visit to India. External Affairs Ministry (MEA) said, Mr Vieira's visit will provide further impetus to the strategic partnership between India and Brazil. The MEA said, Dr Jaishankar and Mr Vieira will speak on how the two nations, as part of the Troika, can take forward key G20 outcomes from India's G20 Presidency last year. Brazil has assumed the presidency of the G20 until November 2024. The G20 Troika during the Brazilian G20 Presidency in 2024 will comprise India, Brazil, and South Africa. Brazil will host the G20 Leaders' Summit in Rio de Janeiro on November 18-19. The G20 is made up of 19 countries including India and Brazil. The MEA said, India and Brazil share a multifaceted relationship rooted in shared values. It said, Brazilian Foreign Minister's visit will provide an opportunity to further strengthen the strategic partnership established in 2006 and explore new avenues of cooperation in bilateral, regional and multilateral arena across diverse sectors.

Earlier in July, the Secretary (Economic Relations) in the Ministry of External Affairs, Dammu Ravi, led India's delegation at the G20 Development Ministers' Meeting in Rio De Janeiro. During the meeting, he highlighted India's flagship programmes, including the Swachh Bharat Abhiyan, Jal Jeevan Mission, and AMRUT and reiterated India's commitment to achieving Sustainable Development Goals (SDGs) related to water and sanitation.

**Various Sources/0458**

**SHUKLA MP-I 27.08.2024**

**J&K - NOMINATION**

The nomination for the first phase of assembly elections in Jammu and Kashmir will end today. As many as 24 seats spread over six districts will go to polls in this phase on September 18. The scrutiny of nominations will take place tomorrow, while the last date for withdrawal of candidatures is August 30. Voting for the next two phases will be held on September 25 and October 1. The results will be announced on October 4. There are 87.09 lakh voters in Jammu and Kashmir, of which 44.46 lakh are male, 42.62 lakh are female, 3.71 lakh are first-time voters, and 20.7 lakh are young voters. Out of 90 assembly constituencies in the Union Terrotory, 74 are general, 7 are reserved for SC candidates, and 9 for ST candidates.

**Various Sources/0650**

**GAURAV DP-I 27.08.2024**

**SHAH-BPRD FOUNDATION DAY**

Union Home Minister Amit Shah will attend the 54th Foundation Day celebration of the Bureau of Police Research and Development tomorrow in New Delhi. On this occasion, the Home Minister will deliver the Dr. Anand Swaroop Gupta Memorial Lecture on "New Criminal Law - Citizen-Centric Reforms." Mr. Shah will also honor the recipients of the President's Medal for Distinguished Service and the President's Medal for Meritorious Service for the years 2023 and 2024. During the function, the Home Minister will also release a special edition of the Bureau's publication, Indian Police Journal, on new criminal laws. The Bureau works as the think tank of the police to foster excellence in policing through research and development. The focus of the institute is to develop policies and procedures for police and correctional services, explore ushering technologies for enhanced service delivery to citizens, build the capacity of law enforcement agencies, and promote cooperation and coordination between states and central police organizations.

**SAKLEN/1051 HRS**

**GAURAV DP-II 27.08.2024**

**PAKISTAN BALOCHISTAN ATTACK**

In Pakistan, more than 70 people have been killed in at least four assault cases amid several reported incidents of violence in Balochistan province. According to various media reports, 14 soldiers and police personnel, as well as 21 militants, were killed in a major attack targeting vehicles on a major highway in Bela, a town in the Lasbela district. In a separate incident, at least 23 people were killed after armed men blocked the inter-provincial highway in Musakhel district. The attackers offloaded passengers from trucks and buses, checked their identities, and then fired at them. The deceased were identified as residents of Pakistan's Punjab province.

In Kalat, ten people, including five police personnel, were reportedly killed in an attack on a police post and a highway. Rail traffic to Quetta was also suspended following blasts on a rail bridge in the town of Bolan yesterday. Six unidentified bodies have been found by the police near the attack site on the railway bridge. Balochistan province in southwestern Pakistan has been experiencing unrest for years, with large-scale protests occurring in the region over the past few weeks.

**ANKIT/IANS/NET/ 1048 HRS**

**IMD:**

India Meteorological Department has issued red alert of heavy to very heavy rainfall for several districts of Gujarat today. IMD has predicted widespread rainfall across Gujarat due to the deep depression formed over Rajasthan. The incessant rains since last two days resulted in massive waterlogging in several parts of the state disrupting normal life. Ahmedabad, Vadodara, Surat and Navsari are worse affected due to waterlogging.

**SHUKLA MP-II 27.08.2024**

**ICC WOMEN'S T20**

India will open their campaign in the ICC Women's T20 World Cup 2024 on October 4 in Dubai against New Zealand and then take on arch-rivals Pakistan at the same venue on October 6. India's third match is scheduled to take place on October 9 against Sri Lanka in Dubai again, and the Women in Blue will finish the group stage with a high-voltage match against defending champions Australia in Sharjah on October 13. The

upcoming edition of the Women’s T20 World Cup was scheduled to take place in Bangladesh, but it was shifted to the United Arab Emirates a couple of weeks ago. The two semifinals of the tournament will be played in Dubai and Sharjah on October 17 and 18, and the final will take place on October 20 in Dubai.

**BIMAL/NET/0630**